# డబ్బుల కోసం మృతదేహంతో వ్యాపారం చేశారా..?

**మహోనియా ప్రైవేటు హాస్పిటల్ నిర్వాకం..!**

**చనిపోయిన మహిళకు చికిత్స..!**

**డబ్బు వసూలు తర్వాత మరణ వార్త..?**

**ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీకి ఇదే సరైన నిదర్శనం..!**




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శనివారం 25, ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- మధుయాష్కిగౌడ్**

**- ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మల్ రెడ్డి రామ్ రెడ్డి**

ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని రాధా మానసిక వికలాంగుల సంస్థలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు వాహనాల త్రి చక్ర స్కూటీ లు పంపిణీ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి తో కలిసి హాజరై ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సదరు వాహనాలను అందజేశారు. అంతేకాకుండా దివ్యాంగులకు హెల్మెట్లను అందజేశారు. శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వికలాంగులకు వాహనాలను అందజేసిందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి లో భాగంగా మైనారిటీలకు కూడా కుట్టుమిషన్లు, ఈ - స్కూటర్లను కూడా ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని

# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యం


**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-మైలార్దేవుపల్లి డివిషన్‌లో 1.84 కోట్ల నిధులతో మంచినీటి పైప్ లైన్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ వెంచర్ ప్రాంతంలో హైదరాబాద్ మెట్రోపాలిటీ వాటర్ సప్లై బోర్డ్ ఆధ్వర్యంలో 1.84 కోట్ల నిధులతో నూతన మంచినీటి పైప్ లైన్ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా

# గురునానక్ లో అంతర్జాతీయ రీసెర్చ్ కాన్క్లేవ్ 2026




ఇబ్రహీంపట్నం 24 ఏప్రిల్ ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నంలోని గురునానక్ యూనివర్సిటీ విద్యా ప్రాముఖ్యత, నూతన ఆవిష్కరణలు, విలువల ఆధారిత విద్యకు ప్రతీకగా ఉందని ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై అంతర్జాతీయ రీసెర్చ్ కాన్క్లేవ్ 2026ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు మరియు పరిశోధకులు హాజరయ్యారు.

# భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**-మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తా**

**పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



# ప్రతి రైతు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని

**-శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్,మండల వ్యవసాయశాఖ అధికారి శ్వేత**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ప్రతి రైతు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్,మండల వ్యవసాయశాఖ అధికారి శ్వేత పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి శంషాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్, మండల వ్యవసాయశాఖ అధికారి శ్వేత వ్యవ సాయ విస్తరణ అధికారులు, మీసేవ కేంద్రాల ప్రతినిధులు, గ్రామ పరిపాలన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలోని ప్రతి పౌరుడికి ఆధార్ కార్డును గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించే కార్యక్రమాని ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగ డిజిటలైజేషన్ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమని చేపట్టినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్యా వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీలో రూపొందించబడుతుందని చెప్పారు. ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం లబ్ది పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్ బుక్ , ఆధార్ కు అను సంధానమైన మొబైలు నెంబర్ తో సమీపంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి, సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 23 నుంచి మే2 వరకు మండలంలో ప్రత్యేక డ్రైవ్ ఉంటుందని, ఈ అవకాశాని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వాణి, గ్రామ పరిపాలన అధికారులు, మీ సేవ కేంద్రాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**- విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఎదగాలి...**

**బాలానగర్ సీఐ నర్సింహా రాజు**



**బాలానగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బాలానగర్ మండలంలోని బీసీ బాలుర వసతి గృహంలో వెల్ఫేర్ ఆఫీసర్ కమల్ దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక సీఐ నర్సింహా రాజు, సహాయ అభివృద్ధి అధికారి గంగాధర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అధికారులు హాస్టల్ అంతటా పర్యటించి విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, భోజన నాణ్యతను పరిశీలించి, విద్యాబోధన జరుగుతున్న తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. "నేటి తరం విద్యార్థులే రేపటి డ్రగ్స్ రహిత సమాజానికి నిర్మాతలు. యువత తమ కెరీర్‌పై దృష్టి సారించాలి తప్ప మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకూడదు," అని ఆయన హెచ్చరించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, కేవైసీ అప్‌డేట్ లేదా లక్కీ డ్రా పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు బాధితులు ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- మధుయాష్కిగౌడ్**

**- ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మల్ రెడ్డి రామ్ రెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని రాధా మానసిక వికలాంగుల సంస్థలోఏర్పాటు చేసిన దివ్యాంగులకు వాహనాల త్రి చక్ర స్కూటీ లు పంపిణీ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి తో కలిసి హాజరై ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సదరు వాహనాలను అందజేశారు. అంతేకాకుండా దివ్యాంగులకు హెల్మెట్లను అందజేశారు. శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వికలాంగులకు వాహనాలను అందజేసిందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి లో భాగంగా మైనారిటీలకు కూడా కుట్టుమిషన్లు, ఈ – స్కూటర్లను కూడా ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమాంతరంగా కొనసాగిస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు.. తదితర పేదల సంక్షేమం కోసం పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ రేణుక , డిడిఆర్ సి రమేష్ మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ రాగుల వెంకటేశ్వర రెడ్డి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ సురేందర్ రెడ్డి , శ్రీపాల్ రెడ్డి వేణుగోపాల్ యాదవ్ చెన్న గోని రవీందర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు , పన్యాల జయపాల్ రెడ్డి , మెగావత్ గణేష్ నాయక్ , దేవాలయ కమిటీల డైరెక్టర్లు భవాని శంకర్ , దిండు ప్రవీణ్ గౌడ్ నాయకులు భీమిడి రామకృష్ణ రెడ్డి కృపాకర్ రెడ్డి , గణేష్ రెడ్డి బొగ్గరాపు శరత్ చెరుకు చిరంజీవి , ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, షరీఫ్ దాము మహేందర్ యాదవ్ బొగ్గారపు వరుణ్ శ్రీనాథ్ కొండోజు శ్రీనివాస్ గారు, సునీల్ బాబు నాగార్జున రెడ్డి , విజయ రంగ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మంజీరా పైప్ లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బాలానగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ రోడ్ నెంబర్ 5 లో పాత బీడు పైపుల స్థానే పొల్యూషన్ సమస్యలు వస్తున్నందున 10 లక్షల నిధులతో మంజీరా నీటి పైప్లైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శోభన కాలనీవాసులు పాల్గొన్నారు.



## గుడ్ సమారిటన్ నిజాయితీకి ట్రాఫిక్ పోలీసుల ప్రశంసలు -- కోల్పోయిన మొబైల్ యజమానికి అప్పగింత

**కానిస్టేబుల్ ను అభినందిస్తున్న ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజ్**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 24.(ప్రజా జ్యోతి):** గుడ్ సమారిటన్‌గా తన బాధ్యతను నిర్వర్తించిన ఓ పౌరుడు కోల్పోయిన మొబైల్‌ను యజమానికి చేరేలా చేసి అందరి ప్రశంసలు పొందారు. వివరాల్లోకి వెళితే, మియాపూర్‌లోని మాదినగూడకు చెందిన శ్రీ కె. తాతాజీ బాబు (49), ప్రైవేట్ ఉద్యోగి, తిరుమలగిరి ఏఓసీ సెంటర్ సమీపంలో ఒక కళాశాల విద్యార్థి కోల్పోయిన మొబైల్ ఫోన్‌ను గుర్తించారు. వెంటనే తన నిజాయితీని చాటుతూ ఆ ఫోన్‌ను మల్కాజిగిరి ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసీపీ కార్యాలయానికి అప్పగించారు. దీనిపై స్పందించిన ఏసీపీ జి. శంకర్ రాజు తక్షణ చర్యలు తీసుకుని మొబైల్ ఫోన్‌ను అసలు యజమానికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ జి. శంకర్ రాజు, తాతాజీ బాబు నిజాయితీ మరియు పౌర బాధ్యతను అభినందిస్తూ సత్కరించారు. ఆయన చేసిన ఈ మంచి పని సమాజంలో మంచి విలువలను పెంపొందించడమే కాకుండా, పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యం

**--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-మైలార్దేవుపల్లి డివిషన్‌లో 1.84 కోట్ల నిధులతో మంచినీటి పైప్ లైన్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ వెంచర్ ప్రాంతంలో హైదరాబాద్ మెట్రోపాలిటీ వాటర్ సప్లై బోర్డ్ ఆధ్వర్యంలో 1.84 కోట్ల నిధులతో నూతన మంచినీటి పైప్ లైన్ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రతి ఇంటికి సిద్ధమైన నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు ఈ పైప్ లైన్ పనులు పూర్తయితే కాటేదాన్,మైలార్దేవుపల్లి డివిజన్ పరిసర ప్రాంతాల్లో నీటి ఎద్దడి శాశ్వతంగా తొలగిపోతుందన్నారు. నూతన పైప్ లైన్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ నాయకులు పటేల్ పటోళ్ల నాగిరెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్




**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి జన్మదిన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. పార్టీ నియోజకవర్గ కార్యాలయం శ్రీ హేమ దుర్గ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి నాగిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని అంటిపెట్టుకొని ఉండి సుదీర్ఘకాలం సేవ చేస్తూ పార్టీలోని నాయకులకు, యువతకు నాగిరెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, తూము వేణు, ప్రకాష్ ముదిరాజ్, రాజేందర్, రాము, అస్లాం, కొండల్, కుమారస్వామి, వినోద్, అక్బర్, జగదీష్, సాయి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కీలక అడుగు

### - జనగామ జిల్లా ఇన్‌చార్జ్‌గా పర్వత సతీష్ కుమార్ పటేల్ బాధ్యతల స్వీకారం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఇన్‌చార్జ్‌గా పర్వత సతీష్ కుమార్ పటేల్ నియమితులై బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, కోశాధికారి కంచ సత్యనారాయణ పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారంగపాణి పటేల్, నాయకులు కడారు రమేష్ పటేల్ తదితరులు పాల్గొని సతీష్ కుమార్ పటేల్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్వత సతీష్ కుమార్ పటేల్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న మున్నూరు కాపులను ఏక తాటిపైకి తీసుకువచ్చి సంఘాన్ని బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి, ప్రతి గ్రామం, ప్రతి మండలం స్థాయిలో మున్నూరు కాపులను సంఘటితం చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తక్కువగా చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, సరైన గణాంకాలను ప్రభుత్వానికి అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆధార్ కార్డులతో సహా సభ్యుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘంలో కొత్త ఉత్సాహాన్ని నింపగా, జనగామ జిల్లాలో సంఘ బలోపేతానికి ఇది కీలక మలుపుగా భావిస్తున్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**-ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు త్వరగా పరిష్కరించాలి**
**-రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి**
**-రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు పలికిన కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టో ద్వారా ఎన్నికల వాగ్దానాల ద్వారా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలిపారు. అనంతరం గురువారం ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ మనుగడ కోసం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని జీవో ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విలీనం చేస్తామని మిగిలిన కోరికలు అన్నిటినీ తీరుస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా కూడా కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చడం లేదని నిరంకుశ పాలన చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా పోవాల్సిందే నాని, ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైంది అన్నారు. నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 80% కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఇది ఆత్మహత్య కాదని, ఇది ప్రభుత్వ హత్యే అన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మోసం చేసిన 40 రోజుల ముందే ప్రభుత్వానికి నోటీసు ఇచ్చినా స్పందించని నిర్లక్ష్యపు ప్రభుత్వం అన్నారు. ఈ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కార్తీక్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం పని చేసే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి ప్రాణాలతో ఆడుకుంటోందని అన్నారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ , రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి,నాయకులు రమేష్ ముదిరాజ్, గుమ్మడి కుమార్, జహీర్ ఖాన్, ముక్రం ఖాన్,జయప్రకాష్ , ప్రేమ్ గౌడ్ , మైసిరెడ్డి , అక్కేమ్ రఘు యాదవ్ , సరికొండ దుర్గేష్, తిరుపతి రెడ్డి, మజ్జిగ నరేష్ యాదవ్, యాదయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

**-డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు కారణం రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించాలి**
**- జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మెను కాల్ ఆఫ్ చేయాలి**
**-సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్**




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతుగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ఆర్టీసీ డిపో ముందు కార్మికులు తనకు సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వము పరిష్కరించకుండా కాలయాపనం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు ఆర్టీసీలను మోసం చేస్తుందని, ఆర్టీసీ కార్మికులకు పోరాటం చేసే హక్కు లేకుండా సంఘాలను పెట్టుకునే స్వేచ్ఛ లేకుండా ఉక్కు పాదం మోపుతూ దుర్మార్గమైన పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఎన్నో ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఈరోజు ఆర్టీసీ కార్మికులు పెట్రోల్ పోసుకొని దహనమై కాలిపోతుంటే పట్టించుకోకుండా కాలయాపనం చేయడం దుర్మార్గం అని అన్నారు. ఆర్టీసీ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు తెలుగు రాష్ట్రాల్లో మనుగడ సాధించలేదని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 56 రోజుల సమ్మె ఆర్టీసీ కార్మికులు చేస్తే గాలికి వదిలేసి ఉక్కు పాదం మోపి ప్రయత్నం చేసిందని ఆ ప్రభుత్వానికి ఓడించి ఇంటికి పంపించారు ఆర్టీసీ కార్మికులు. అన్నారు. రోజురోజు పోరాటం ఉధృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ కూర్చొని వారి యొక్క డిమాండ్ల పైన పరిష్కరించి చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రభుత్వం పైన తిరుగుబాటు తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు జంగయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిసికే భాస్కర్, చుక్క మోహన్, కాలే రాజు, బచ్చలకూర స్వామి,రేఖ నాయక్, చింటు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**-మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తా**
**పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**





**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నంబర్ 01, 02 బి బ్లాక్ లో రూ. 21 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, పాపి రెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డి, శ్రీ కాంత్ బూలక్ష్మి, ఎడ్ల సంపత్ రెడ్డి, మహేష్, శరత్ రెడ్డి, జీవన్, స్వామి, భిష్ణు రామ్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శోభా రెడ్డి, టి వి పద్మ, సులోచన, పద్మ, వెంకట లక్ష్మీ, మనోజ్, రమేశ్, మల్లికార్జున్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు -- శంకర్ గౌడ్‌కు ఘన నివాళి



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కంటోన్మెంట్ బస్సు డిపో వద్ద మాజీ టీఎస్పీసీఎల్ చైర్మన్ గజ్జెల నాగేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సమ్మె సమయంలో ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందిన కోల శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గజ్జెల నాగేష్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే శంకర్ గౌడ్ లాంటి విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. కమిటీ ఏర్పాటు చేసి కూడా సమస్యలను పరిష్కరించకపోవడం వల్లే కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, హైదరాబాద్ పరిధిలో ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సుల రద్దు, ఇతర జోన్లకు ఉద్యోగుల బదిలీల నిలిపివేత వంటి ప్రధాన డిమాండ్లు నెరవేర్చే వం-కు బీఆర్ఎస్ పార్టీ కార్మికులతో కలిసి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు నగేష్, రాజ్‌కుమార్, కృష్ణతో పాటు బీఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, రావుల సతీష్, అక్తర్, మున్న, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.

# ప్రతి రైతు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' చేసుకోవాలి

- పీఎం కిసాన్ సహా అన్ని పథకాల లబ్ధికి అనుసంధానం
- డిజిటల్ వ్యవసాయానికి ఫార్మర్ ఐడీ కీలకం
- వర్షాకాలం నుంచి పథకాల అమలుకు నమోదు తప్పనిసరి
- తలకొండపల్లి తహసీల్దారు కే.రమేష్ కుమార్,ఏఓ రేణుకా చక్రవర్తిని



**తలకొండపల్లి ఏప్రిల్24 (ప్రజాజ్యోతి);** ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,డిజిటల్ వ్యవసాయానికి ఫార్మర్ ఐడి కీలకంగా మారుతుందని తలకొండపల్లి తహసీల్దారు కే.రమేష్ కుమార్,ఏఓ రేణుక చక్రవర్తిని పేర్కొన్నారు .తలకొండపల్లి తహసీల్దారు కార్యాలయంలో వ్యవసాయ శాఖల అధికారంతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ.. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు,వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని వారు తెలియజేశారు. ముఖ్యంగా పీఎం కిసాన్ పథకము తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. రాబోయే వ్యవసాయ సీజన్ నుండి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రైతు భరోసా,రుణమాఫీ, మొక్కజొన్న,పత్తి,ధాన్యం కొనుగోలు యూరియా మరియు ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా యూరియా వినియోగంపై సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించి,రైతులు సరైన మోతాదులో ఎరువులను వినియోగించాలని సూచించారు. రైతులు తమ ఆధార్ కార్డు,భూ యాజమాన్య పాస్ బుక్,ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబర్‌తో సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల ఏప్రిల్ 22 నుండి 30వ తేదీ వరకు మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శోభారాణి,మండల వ్యవసాయ అధికారి రేణుక,ఆర్ఐ శ్రావణ్,ఏఈఓలు శ్రీనాథ్,సుష్మిత,అర్చన,త్రైలోక్య,అనుష,అనిత మరియు గ్రామపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఆత్మబలిదానాలు చేసుకోవద్దు..మీకు అండగా బీజేపీ ఉంటుంది రవి కుమార్ యాదవ్

- కార్మికులు ఆత్మబలిదానాలు చేసుకోవద్దు..మీకు అండగా బీజేపీ ఉంటుంది రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** ఆర్.టి.సి కార్మికుల సమ్మెలో భాగంగా నర్సంపేట లో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదాన మృతికి నివాళులు అర్పిస్తూ...మౌన ప్రదర్శన చేస్తున్న మియపూర్ ఆర్.టి.సి కార్మికుల కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్ హాజరై శంకర్ గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను మోసం చేశాయి అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి మోసం చేసింది అని, ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సరూర్ నగర్ కార్మికుల సభలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, మ్యానిఫెస్టోలో పొందుపరచి అధికారం లోకి వచ్చి ఇప్పుడు ఆర్టీసి ని విలీనం చేయడంలోనూ,కార్మికుల సమస్యలు పరిస్కరించడం లోను నిర్లక్షవైఖరి అవలంబిస్తోంది అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి ముఖ్య కారణమైన ఫ్రీ బస్ పథకాన్ని ఎంతో క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల 55 రోజులు సమ్మె చేస్తే ఆనాడు మేము మద్దతు తెలిపి అండగా ఉన్నామన్నారు. ఇప్పుడు మీరు చేసే సమ్మెకు బీజేపీ అండగా ఉంటుందని. శంకర్ గౌడ్ ఆత్మబలిదానం సంఘటన నన్ను చాలా కలచివేసింది. చాలా బాధాకరం. కార్మికులను బలి తీసుకోవడమేనా ప్రజా పాలన అంటే రేవంత్ రెడ్డి గారిని ప్రశ్నించారు. ఏ కార్మికుల క్షణకావేశంలో ఎవరూ ఆత్మ బలిదానాలకు పాల్పడొద్దని ఆర్టీసీ కార్మికులు కోరారు. సహనంతో శాంతి యుతంగా పోరాటం సాగించి మన సమస్యలు మనం సాధించుకుందాం. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేసి ఇతర సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, శివ భాష, జితేందర్,శ్రీధర్ గౌడ్ ,రవి గౌడ్, శ్రీనివాస్ చారి,సీతారామరాజు,భరత్ కుమార్ ,రాము,మన్యం యాదవ్,శ్రీనివాస్, మొదలగు వారు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారు

- పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కట్టుబడి ఉన్నారని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల పాపిరెడ్డి నగర్ బస్తి లోని రోడ్ నెం. 01,02 లలో భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం చంద్రారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్ .భగవంత రెడ్డి, పేర్ని ధర్మారావు, మహేష్ గౌడ్, ప్రభాకర్, ఆర్. తిరుపతిరెడ్డి, జిబి కన్నారావు, తాటికిరణ్, పి. శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు, కే. యాదగిరి, ఎం కనక రెడ్డి, డి తిరుపతిరెడ్డి, సి. హెచ్ సత్యనారాయణ రెడ్డి, హెచ్. రాజు రెడ్డి, గోపాల్, శరత్ రెడ్డి, అరుణ, లక్ష్మి, సులోచన, పద్మ ,శోభ, జాలి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మన్న గోపి యాదవ్ నియామకం



**ఉప్పల్, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన మన్న గోపి యాదవ్ ను ఎక్స్యూటివ్ మెంబెర్ గా నియమిస్తూ శుక్రవారం సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేసి హబ్సిగూడ లోని కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కాన్స్టెన్సీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమితులైన మన్న గోపి యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ కు మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని, బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు"సంస్థ అభివృద్ధికి పనిచేస్తూనే, హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. నా నియామకం బాధ్యతను మరింత పెంచినట్లుందని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన సికింద్రాబాద్ కన్స్టిట్యూన్సీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుండు రాజు ను పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** హబ్సిగూడసీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు రాజు గతల్లి గుండు అనసూయ మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, రాజును పరమర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంది శ్రవణ్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు విజయ్,పేట మురళి ముదిరాజ్ వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,అజ్జిజ్,మలు నాయక్,వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమే

### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**కొత్తూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం,ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వేతన సవరణ మరియు ఉద్యోగ భద్రత వంటి ప్రధాన డిమాండ్లతో నిరవధిక సమ్మెకు దిగారని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో వరంగల్ జిల్లా,నర్సంపేటలో శంకర్ గౌడ్ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం బాధా కరమని శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వమే కారణమని ఉమ్మడిపాలమూరు రెడ్డి అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలని మరణించిన శంకర్ గౌడ్ మృతి పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో కొత్త విద్యుత్ కేబుళ్ల ఏర్పాటు చేయించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** వెంకట్ రెడ్డి నగర్ కాలనీ 'బస్తీ బాట' కార్యక్రమంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన మన యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చిన ఆయన నేడు పాత వైర్ల స్థానంలో కొత్త కేబుల్ వైర్లను వేయించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు అంజయ్య షాపు గల్లీ: 3 స్పాన్ల కేబుల్ వైరింగ్ వేయించారు. భూమయ్య గల్లీ: 4 స్పాన్ల కేబుల్ వైరింగ్ వేయించారు. వెంకట్ రెడ్డి నగర్ బస్టాప్ గల్లీ: 2 స్పాన్ల కేబుల్ వైరింగ్ వేయించారు. ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేష్ రెడ్డి డీ ఈ ఏ డి ఈ ఏ ఈ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కిషోర్ అనిల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆకారపు వరుణ్ పటేల్ చెప్పిన వెంటనే స్పందించి, కాలనీ వాసుల భద్రత కోసం కొత్త కేబుల్ వైర్లను ఏర్పాటు చేయించిన ఆకారపు అరుణ్ పటేల్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమలానగర్ నూతన కార్యవర్గం



**ఉప్పల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, కమలానగర్ నూతన పాలకమండలి సభ్యులు శుక్రవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త కమిటీ సభ్యులందరికీ శాలువాలతో సత్కారం చేశారు. శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమలానగర్ వారికి అవసరమైన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సి . న్ రావు, ఉపాధ్యక్షుడు వై రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి జి . వి నారాయణ, సంయుక్త కార్యదర్శి ఆర్ ముత్యాలు ట్రెజరర్ టీ హేమలత , కార్యవర్గ సభ్యులు గణపతి రెడ్డి, సాంబశివరావు, ఎస్ ఎస్ వి ప్రసాద్, శంకర్ రెడ్డి, యశోదా దేవి, రవీంద్రనాథ్ చార్యులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం మృతదేహంతో వ్యాపారం చేశారా..?

### మహోనియా ప్రైవేటు హాస్పిటల్ నిర్వాకం..!
### చనిపోయిన మహిళకు చికిత్స..!
### డబ్బు వసూలు తర్వాత మరణ వార్త..?
### ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీకి ఇదే సరైన నిదర్శనం..!





**ఇబ్రహీంపట్నం 24 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** మహోనియా ప్రైవేటు ఆసుపత్రిలో దారుణం.. డబ్బుల కోసం చనిపోయిన మహిళకు చికిత్స అందిస్తూ! నమ్మించి డబ్బులు వసూలు చేశారు. ఆస్పత్రి సిబ్బందిపై బాధితులు మండిపడుతున్నారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధి, మన్నెగూడలోని మహోనియా హాస్పిటల్లో దారుణం చోటు చేసుకుంది. మృతి చెందిన మహిళ మృతదేహానికి చికిత్స చేస్తునామంటూ బాధితుల నుండి డబ్బుల కోసం దారుణానికి ఒడిగట్టిన ఘటన అదిబట్ల సర్కిల్ పరిధిలోని మన్నెగూడలో చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన కట్టెల దివ్య అనే మహిళ, మన్నెగూడలోని మహోనియా ఆసుపత్రికి ఆరోగ్యరీత్యా చికిత్స కోసం వెళ్లగా, చికిత్స అందిస్తున్న క్రమంలో ఆమె మరణించినప్పటికీ, రోగికి చికిత్స అందించడం జరుగుతుందని కుటుంబ సభ్యులను నమ్మిస్తూ, భారీగా డబ్బులు వసూలు చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలిస్తామని కుటుంబసభ్యులు చెప్పగానే అసలు నిజం బయటపడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందు తమకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. హాస్పిటల్ వద్దకు చేరుకున్న ఆదిభట్ల పోలీసులు సమస్యను సద్దుమనించారు.




**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

మరణించిన వ్యక్తికి చికిత్స జరుగుతోందని చెప్పిన హాస్పిటల్ సిబ్బంది, గాంధీకి తీసుకెళ్తామనగానే మహిళ అప్పటికే మరణించిందని చెప్పడం సంచలనంగా మారింది. డబ్బుల కోసం మృతదేహంపైనే వ్యాపారం చేశారా..? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరణించిన మహిళకు నాలుగు సంవత్సరాల పాప ఉండటంతో అక్కడ విషాద ఛాయాలు అలుముకున్నాయి. సరైన డాక్టర్లు, వసతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు.. ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం ఎంతవరకు సమంజసమని స్థానికులు మండిపడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీకి ఇది సరైన నిదర్శనమని ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గురునానక్ లో అంతర్జాతీయ రీసెర్చ్ కాన్క్లేవ్ 2026

### ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై విద్యార్థులకు అవగాహన
### దేశ విదేశాల నుంచి మొదలైన విద్యావేత్తలు శాస్త్రవేత్తలు వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు
### గురునానక్ ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ






**ఇబ్రహీంపట్నం 24 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నంలోని గురునానక్ యూనివర్సిటీ విద్యా ప్రాముఖ్యత, నూతన ఆవిష్కరణలు, విలువల ఆధారిత విద్యకు ప్రతీకగా ఉందని ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై అంతర్జాతీయ రీసెర్చ్ కాన్క్లేవ్ 2026ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు మరియు పరిశోధకులు హాజరయ్యారు.

ఈ అంతర్జాతీయ సదస్సును గురునానక్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయిని మార్గదర్శకత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు అతిథులను సాదరంగా ఆహ్వానిస్తూ, తమ విలువైన సమయాన్ని కేటాయించి కార్యక్రమాన్ని విచేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని సత్కరించి ధన్యవాదాలు తెలియచేసారు. యూనివర్సిటీ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ తమ ప్రసంగంలో గురునానక్ యూనివర్సిటీ విద్యా ప్రాముఖ్యత, నూతన ఆవిష్కరణలు, విలువల ఆధారిత విద్యకు ప్రతీకగా ఉందని గురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ యూనివర్సిటీ, ప్రతిభను పెంపొందించడం, పరిశోధనలను ప్రోత్సహించడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యను అందించడం వంటి రంగాలలో సమగ్ర అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, ఆధునిక సదుపాయాలతో విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలియచేసారు. ఈ సందర్భంగా అతిథుల సమక్షంలో కార్పొరేట్ సంస్థలతో నూతన ఒప్పందాలను కుదుర్చికొకడం జరిగింది. దేశంలో ప్రసిద్ధి చెందిన విద్య, కార్పొరేట్, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రముఖ వ్యక్తులు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు సిబ్బందికి, వారి అనుభవాన్ని పరిజ్ఞానాన్ని భవిష్యత్తులో తమ ఆవిష్కరణలను ఎలా ఆవిష్కరించాలనే అంశాలపై ప్రసంగించారు. విద్యార్థులకు తమ అమూల్య సందేశాన్ని అందించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో అభివృద్ధి అంశాలు...కాన్క్లేవ్ లో కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు మరియు సాంకేతిక సెషన్లు నిర్వహించబడగా, ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో తాజా అభివృద్ధులపై చర్చించారు. విద్యార్థులు మరియు పరిశోధకుల ఉమ్మడి చర్చలు విశేష ఆకర్షణగా నిలిచాయని నిర్వాహకులు తెలియచేసారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు మరింత రంగులద్దుతూ, కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా మార్చాయి. ఈ అంతర్జాతీయ రీసెర్చ్ కాన్క్లేవ్ 2026, గురు నానక్ యూనివర్సిటీలో అకాడమిక్-ఇండస్ట్రీ సహకారాన్ని బలోపేతం చేస్తూ, ఆవిష్కరణలకు కొత్త దారులు చూపిన ప్రముఖ కార్యక్రమంగా నిలుస్తుందని వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖులు శాస్త్రవేత్తలు విద్యావేత్తలు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ చట్టం పరిధిలోనే పని చేయాలి: టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**-గంజాయి, డ్రగ్స్ నిందితులకు శిక్షలు పడితే భయం పుడుతుంది.**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** నార్కోటిక్ డ్రగ్స్ చట్టాలపై,కేసులు ఎలా రాయాలి అనే అంశాలపై ఎక్సైజ్ ఆకాడమీలో శిక్షణార్థులకు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య శిక్షణ ..గంజాయి, డ్రగ్స్,నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యతగా గుర్తించాలని,. ఉద్యోగులుగా చట్టం పరిధిలో కేసుల నమోదు చేయాలని టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. శుక్రవారం ఎక్సైజ్ ఆకాడమీలో శిక్షణ పొందుతున్న ఎక్సైజ్ ఏఈఎస్‌లు 31మంది, ఎస్సైలుగా శిక్షణ పొందుతున్న 84 మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గంజాయి, డ్రగ్స్‌ను పట్టుకున్నపుడు ప్రాథమికంగా తీసు కోవాల్సిన పద్దతులను, పంచామా, జీటీ ఎంట్రీ, ఉన్నతాధి కారుల నుంచి తీసుకోవాల్సిన అనుమతులను, ఎఫ్ ఆర్ ఐ ఉండాల్సిన సమాచారం,కేసు నమోదు,చార్జీషీట్,పంచుల ఎంపిక లాంటి విషయాల్లో జాగ్రత్తలపై ఉదాహరణతో శిక్షణార్థులకు వివరించారు. కేసును సమగ్రంగా చట్టం పరిధిలో రాసినపుడు నిందితులకు శిక్షలు పడుతాయని,నేరాలకు పాల్పడిన వారిలో శిక్షలు పడుతున్నాయనే భయం ఏర్పడుతుందని అన్నారు. అప్పుడే నిషేదిత డ్రగ్స్,గంజాయి రవాణ ,అమ్మకాలు, వినియోగం పై తగ్గుముఖం పడుతయాని సందీప్ శాండిల్య వివరించారు. టీజీ న్యాబ్ నుంచి చట్టాలపై ముద్రించిన పుస్తకాలను శిక్షణార్థులకు ఉచితంగా పంపిణా చేశారు. టీజీ





న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఎక్సైజ్ ఆకాడమీకి శిక్షణ ఇవ్వడానికి వచ్చిస సందర్భంగా ఆకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

# రెడ్ల సంక్షేమం కోసం కృషి

**-చంపపేట్ లో జిట్టా యాదవ్ రెడ్డి భవన్ లో**

**తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయం**

**- చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర రెడ్డి**

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ రెడ్డి సంఘం హడాక్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా రెడ్ల కోసం రెడ్ల సంక్షేమం కోసం శుక్రవారం నాడు హైదరాబాద్ చంపపేట్ లో జిట్టా యాదవ్ రెడ్డి భవన్ లో తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయం ప్రారంభించడం జరిగింది. హాడ్ హాక్ కమిటీ చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంఘాలు ఏకతాటి దిగి రావడం ఒకే సంఘం ఏర్పాటు చేయటం శుభ సూచకం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ పాలకవర్గాన్ని కూడా నియమిస్తారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెడ్డి బంధువులందరూ మంచి చెడులకు విద్య మరియు వైద్య ఉద్యోగ వివిధ రంగాల్లో నిరుపేద విద్యార్థిని విద్యార్థులు వారికి అవసరాలను కేంద్ర కార్యాలయానికి తెలియజేస్తే ఇక్కడ నుండి వారికి సహాయ సహకారాలు తమ వంతుగా అందజేస్తామని ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెడ్డి లందరూ ఒకటే రెడ్డి సంగం



ఒక్కటే అనే నినాదంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న జిల్లా మరియు మండల స్థాయి గ్రామస్థాయి సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తామని అన్నారు. పేద రెడ్ల కోసం పేదరెడ్డి విద్యార్థుల కోసం సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు కొట్టం మధుసూదన్ రెడ్డి నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్నేపల్లి లింగారెడ్డి, మడప కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్య సలహాదారులు బొక్క భూపాల్ రెడ్డి నావల్గా సత్యనారాయణ రెడ్డి, బొబ్బిలి దామోదర్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి నల్ల సంజీవ రెడ్డి. కో కన్వీనర్లు గంగుల శ్రీలత రెడ్డి, నూకల పద్మా రెడ్డి, నందికొండ గీతా రెడ్డి, దేవిరెడ్డి విజితా రెడ్డి మరియు సభ్యులు మేక సోమి రెడ్డి, రణధీర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన భద్రత మన చేతుల్లోనే : విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్

**- టీజీసీఎస్‌బీ ఎఫ్‌ఎస్‌ఎల్ డీజీ శిఖా గోయల్**

**- అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి, ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యంగా ఆరైవ్ ఆలైవ్ ఆలివ్,రోడ్డు భద్రతా కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సత్వ నాలెడ్జ్ పార్క్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో డిజిపి శిఖా గోయల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి శిఖా గోయల్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల నిబంధనలకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత అని స్పష్టం చేశారు. జరిమానాల నుంచి తప్పించుకోవడానికి కాకుండా, తమ ప్రాణాల రక్షణ కోసం వాహనదారులు స్వచ్ఛందంగా నిబంధనలు పాటించాలని ఆమె పిలుపునిచ్చారు .సమాజంలో జరుగుతున్న ఇతర నేరాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని శిఖా గోయల్ ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ఇది చాలా పెద్ద సంఖ్య అని ఆమె పేర్కొన్నారు. వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వాడటం వంటి చిన్న అజాగ్రత్తలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని హెచ్చరించారు. ప్రస్తుతం సీట్ బెల్ట్ ధరించడంపై ప్రజల్లో సానుకూల మార్పు కనిపిస్తోందని,అదే విధంగా ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మరియు రహదారి దాటే సమయంలో పాద చారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ... అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలలు మరియు బహిరంగ ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం, రాష్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటివి ప్రధాన ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన వివరించారు. వేగం ఉత్సాహాన్ని ఇస్తుంది.. కానీ ప్రాణాలను తీస్తుంది అనే నినాదాన్ని ప్రతి



ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. డ్రైవింగ్‌లో క్రమశిక్షణ పాటించడం ద్వారా ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా కమిషనర్ పునరుద్ఘాటించారు. ముఖ్యంగా 18 నుండి 35 ఏళ్ల లోపు యువతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతుండటం పట్ల సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. యువత దేశానికి వెన్నెముక అని, వారు తమ బాధ్యతను గుర్తించి డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను అలవాటు చేసుకోవాలని సూచించారు. రోడ్లపై వెళ్లేటప్పుడు కేవలం మన ప్రయాణం గురించే కాకుండా, ఇతర వాహనదారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. కాలేజీ విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, యువత తమ ప్రాణాలను పణంగా పెట్టి మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదని ఆయన హితవు పలికారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఆపరేషన్ రోప్ ను కఠినంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించడం ద్వారా పాదచారులకు సురక్షితమైన మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామని,దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తగ్గుతాయని వివరించారు. వాహనదారులు లేన్ క్రమశిక్షణ పాటించాలని,రాత్రి వేళల్లో లైట్ల వాడకంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్ పొందే వారికి స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని, ప్రజల భాగస్వామ్యంతోనే సైబరాబాద్ రోడ్లను ప్రమాద రహితంగా మార్చగలమని పోలీసులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## శంకర్ గౌడ్ ఆత్మహత్య కాదు. ఇది ప్రభుత్వం చేసిన హత్యే

**డాక్టర్ వీరమల్ల రామ్ నరసింహ గౌడ్**




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్ బి నగర్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించిన మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్‌రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. అని అన్నారుశంకర్ గౌడ్ గారి పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలన వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి రూ. 1 కోటి పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు శంకర్‌కు గౌడ్ మృతికి ముఖ్యమంత్రి ప్రభుత్వమే బాధ్యత వహించి ఈ ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేసి, వారి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మాట తప్పడం వల్లనే ఈ దుస్థితి వచ్చింది అన్నారు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని "బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు.

## విజయవంతమైన గ్రామసభ సమావేశం

**- ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలు పునాది లాంటివని**

**- ఈ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని.**

**- సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్.**



**తలకొండపల్లి ఏప్రిల్24 (ప్రజాజ్యోతి);** ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలు పునాది లాంటివని ఆవ్యవస్థ బలంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...గ్రామీణ స్వయం పాలనకు పునాది పల్లెలను శక్తివంతం చేయడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలగంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. గ్రామాల్లో పచ్చదనం ఉండాలంటే ప్రతి ఒక్కరు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటే గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. పంచాయతీరాజ్ ద్వారా వస్తున్న నిధులను గ్రామ అభివృద్ధికి సక్రమంగా వినియోగించి గ్రామ అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ముందుకు రావాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తున్నామని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత,మురికి కాలువల నిర్మాణం సిసి రోడ్లు,రోడ్ల విస్తరణ,మంచినీటి సమస్యలను,వీధి దీపాలు,తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తలకొండపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,పంచాయతీ కార్యదర్శి సత్యం,వార్డు సభ్యులు ఇట్టామోని వెంకటేష్,నాయిని లక్ష్మీకాంత్,పద్మ కిషోర్ విటల్ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతాం.!

- బిజెపి మాజీ ఎంపీ బూర నరసయ్యగౌడ్
- ఆర్టీసీ కార్మికులకు సంఘీభావ ర్యాలీ నిర్వహణ



ఇబ్రహీంపట్నం 24 ఏప్రిల్ ప్రజాజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమక్షంలో వెంటనే పరిష్కరించాలి, శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉండాలని, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మున్సిపల్ కేంద్రంలో ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా బిజెపి మాజీ ఎంపీ, నాయకులు సంఘీభావం తెలుపుతూ... నియోజకవర్గం బిజెపి నాయకులు డిపో నుండి బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరై, ఆర్టీసీ కార్మికుల సమస్యలు నెరవేర్చాలంటూ ఆత్మహత్యకు పాల్పడిన, దివంగత శంకర్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం బూర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ... శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కష్ట సమయంలో కార్మికుల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుక్కాపూర్‌లో తైబజార్ వేలంపాట

- రూ.71వేల రూపాయలు పలికిన తైబజార్
- వేలంపాటలో తైబజార్ దక్కించుకున్న కాగుల కుమార్ యాదవ్
- అభినందించి శాలువాతో సన్మానించిన సర్పంచ్ మ్యాకం వీరేశలింగం



తలకొండపల్లి ఏప్రిల్24 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీలో గల తైబజార్ వేలంపాటను సర్పంచ్ మ్యాకం వీరేశలింగం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వేలం పాటలో కొంతమంది వ్యాపారులు పాల్గొని తైబజార్ దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన కాంటెస్టడ్ సర్పంచ్ కాగుల కుమార్ యాదవ్ రూ. 71వేల రూపాయలు పాడి తైబజార్‌ను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను సర్పంచ్ మ్యాకం వీరేశలింగం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకం వీరేశలింగంతో పాటు ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, గ్రామ సెక్రటరీ చంద్రశేఖర్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



మేడ్చల్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): మేడ్చల్ రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పంజాగారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చెలిమే శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా గుండ్రం రాజశేఖర్ సంయుక్త కార్యదర్శిగా సాధమని శ్రీనివాస్, ట్రెజరర్ గా చెలిమే ప్రవీణ్, ఎన్నికయ్యారు. సలహాదారులు గా పంజాగారి సుదర్శన్, పెడిశెట్టి బాలరాజు, చెలిమే రాందాస్, సాదమాని యాదగిరి, పంజాగారి మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చిర్రా రవీందర్ యాదవ్

- జగిత్యాల నుంచే కాంగ్రెస్ పతనం మొదలు
- అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ విఫలం
- సీఎంగా కేసీఆర్‌ను చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు
- శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): తిరుమల శ్రీవారిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థ ప్రసాదాలను వేద పండితులు చిర్రా రవీందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయేది భారాస ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. జగిత్యాల సభతో కాంగ్రెస్ ఓటమి మొదలైందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలే చిత్తు చిత్తుగా ఓడించే పరిస్థితులు ముందు ముందు ఉన్నాయన్నారు. భారాస అధినేత కేసీఆర్ ను మరోసారి ప్రజలు సీఎంగా చూడాలని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ ను అభివృద్ధి చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని మండిపడ్డారు. భాగ్యనగరం ప్రతిష్టతను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసిన అభివృద్ధే చిరస్థాయిగా నిలుస్తుందని, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

# మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించడం రాజకీయ కుట్ర

- ట్రస్టు భవనాన్ని నిర్మించుకుందాం
- ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందాం..
- ప్రకటించిన మున్నూరు కాపు సంఘం
- త్వరలో మున్నూరు కాపుల గర్జన..కు పిలుపు
- జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ ల శిక్షణాశిబిరం లో మున్నూరు కాపు ప్రముఖులు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): మున్నూరు కాపుల జనాభా సంఖ్య తగ్గింపుతో వారి రాజకీయ సామాజిక ప్రయోజనాలను కొల్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్నూరు కాపు జనాభా లెక్కలను సరిచేయాలని అందుకు రీ సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మున్నూరు కాపు రాష్ట్ర సంఘం తీర్మానించింది. మున్నూరు కాపు పటేల్ ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించేది లేదని , ప్రతీ పటేల్ చైతన్యమై ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతారని పలువురు వక్తలు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకపులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించడం, ఆత్మగౌరవ భవన నిర్మాణం, జిల్లా సదస్సుల నిర్వహణ కోసం సమావేశమయ్యారు. సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల వారీగా భవిష్యత్తులో చేపట్టబోయే రాష్ట్ర స్థాయి కార్యాచరణ అమలు కోసం ఇంచార్జీల నియామకం చేపట్టారు. శుక్రవారం చందానగర్ లోని సుప్రజా హోటల్లో, రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టశీ పురుషోత్తం రావు అధ్యక్షతన జరిగిన 33 జిల్లాల అధ్యక్షులు మరియు ఇన్చార్జిలశిక్షణా శిబిరం సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా లెక్కల సేకరణ కోసం జిల్లా అధ్యక్షులు మరియు ఇన్చార్జిలు వెంటనే కార్యాచరణ రూపొందించాలని తీర్మానించారు. కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అందుకోసం ప్రతి మున్నూరు కాపును గ్రామస్థాయి నుండి కదిలించాలని తీర్మానించారు. కార్యక్రమంలో... రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాష్ మాట్లాడుతూ అన్ని జిల్లాలలో జిల్లా సదస్సులు నిర్వహించి మన లెక్కలు మనమే చేసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించి గెజిట్లో మన లెక్కలు చేర్చుకోవాలని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సంఘం సలహాదారు రమేష్ హజారి మాట్లాడుతూ.. ఈ దేశంలో ప్రజలు కులాలుగా గుర్తించబడుతుండం వల్ల కుల అస్తిత్వమే వ్యక్తుల అస్థిత్వంగా పరిణమించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి మున్నూరుకాపు బిడ్డ అందరిలాగానే తమ కుల అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన చారిత్రక సందర్భంలో ఉన్నామన్నారు. అందుకు గ్రామస్థాయి నుండి కుల సమాజాన్ని చైతన్య పరచాలని, బోధించు సమీకరించు పోరాడు అనే అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సంఘం కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ఆత్మగౌరవ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అందుకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. జనాభా సంఖ్య తగ్గడానికి మున్నూరు కాపులకు పేరు చివరన గుర్తింపు లేకపోవడం కూడా ఒక కారణమని వివరించిన హజారి, రావు రెడ్డి యాదవ్ గౌడ్ మాదిరి తమ కుల వృత్తిని గౌరవాన్ని తెలిపే పటేల్ పేరును చేర్చుకోవాలని, ఇందులో భాగంగా, పది లక్షల మందితో ...పటేల్ నామకరణ మహా సభ ను భారీ ఎత్తున నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గాలి అనిల్ కుమార్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్, తోడి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి సత్యనారాయణ సహా పలువురు రాష్ట్రస్థాయి కీలక నేతలు జిల్లా అధ్యక్షులు, జిల్లాల ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో... కుల ప్రముఖులు ధర్మపురి సంజయ్, మీసాల చంద్రయ్, బుక్క వేణుగోపాల్, మామిళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- డిఆర్డిఏ శ్రీలత, అడిషనల్ డిఆర్డిఏ సుభాషిణి
- పనులు కావాలని కోరిన కూలీలకు పనులు కల్పించాలి
- ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచ్ అనిత సహకారంతో కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ



యాచారం, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిఆర్డిఏ శ్రీలత, అడిషనల్ డిఆర్డిఏ సుభాషిణి చెప్పారు. శుక్రవారం డిఆర్డిఏ, అడిషనల్ డిఆర్డిఏ, ఎంపీడీవో రాధారాణి యాచారంలో కూలీలు నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జన్మన్ రేగా యాప్ ద్వారా కూలీలు చేసిన పనికి డబ్బులు ఎలా చూసుకోవాలో కూలీలకు వివరించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ యాప్ ద్వారా చేసిన పనులకు గాను చెల్లింపుల వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్); ద్వారా కూలీల హాజరును ఏ విధంగా నమోదు చేస్తారో కూలీలకు తెలియజేశారు. పనులు కావాలని కోరిన కూలీలందరికీ సరైన సమయంలో సంబంధిత అధికారులు పనులు కల్పించాలని ఆదేశించారు. కూలీల నిర్వహించిన పనులకు చెల్లించాల్సిన డబ్బులు పెండింగ్లో ఉన్నాయని సత్వరమే రెండు, మూడు రోజుల్లో ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. డబ్బుల చెల్లింపుల విషయంలో కూలీలు ఎవరు ఆందోళన చెందవద్దని చెప్పారు. పనుల్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం సర్పంచ్ మస్కు అనిత శరణం సహకారంతో కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం నర్సరీని సందర్శించి వేసవి తీవ్రత దృష్ట్యా అన్ని మొక్కల్ని సంరక్షించాలని ఆదేశించారు. సర్పంచ్ అనిత శరణం, ఉప సర్పంచ్ మంగా కృష్ణ, వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, ఏపీఓ లింగయ్య ఇతర మండల ఉపాధి హామీ సిబ్బంది సందర్శనలో పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలే సమాజానికి దిక్సూచి

## - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
## - మహనీయుల జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహనీయులు చూపిన మార్గమే నేటి సమాజానికి దిక్సూచి అని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మహనీయుల త్యాగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహనీయులు సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. బసవేశ్వర మహరాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల త్యాగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. అలాగే చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ మహనీయుల జాతర కమిటీ సభ్యులతో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామేన భీం భరత్, కమిటీ వైస్ చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ సమస్య వస్తే అక్కడ నేను ఉంటా:

## - రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అకాల వనగండ్ల వర్షానికి రాంపూర్ నుండి చంద్రదన వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లు విరిగి రోడ్డుకు అడ్డుగా పడి శుక్రవారం ప్రజలకు రాకపోకలకు మరియు కరెంటు అంతరాయం కలిగింది. వెంటనే సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని జేసిబి సహాయంతో రోడ్డుకు అడ్డుగా పడిన చెట్లను తొలగించారు. అలాగే కరెంటు లైన్‌మెన్ సహాయంతో కరెంటు అంతరాయం తొలగించి మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసారు. రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు సర్పంచ్ చేసే పనిని చూసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెంటు లైన్ మెన్ శ్రీను,కొమురయ్య యాదవ్,చిల్కం శేఖర్ ముదిరాజ్,రొయ్యల రమేష్ ముదిరాజ్,వనం నరసింహ యాదవ్,పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలి

## ఎంపీడీవో రాధారాణి
## సర్పంచ్ మస్కు అనిత అధ్యక్షతన గ్రామసభ
## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




**యాచారం, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యాచారంలో సర్పంచ్ మస్కు అనిత శరణం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ఎంపీడీవో రాధా రాణి పాల్గొని మాట్లాడారు. పరిపాలన వికేంద్రీకరణ, గ్రామ స్వరాజ్యం యొక్క ప్రాధాన్యతను తెలిపేలా పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహిస్తారని చెప్పారు. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగం హోదా కల్పించిన సందర్భంగా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. నిర్ణయాధికారంలో గ్రామ ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా అధికార వికేంద్రీకరణను ప్రోత్సహించవచ్చు అని చెప్పారు. పరిపాలనలో అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అనంతరం సర్పంచ్ మస్కు అనిత మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన ఫలాల వల్ల తను ఈ స్థాయిలో ఉన్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞను చదివి వినిపించారు. కార్యక్రమంలో మండల, గ్రామ,స్థాయి అధికారులు ఉప సర్పంచ్ మంగ కృష్ణ వార్డు సభ్యులు రెడ్డి లక్ష్మీ వెంకట్ రెడ్డి, సాజిద్ భాయ్, పాషా బాయ్, మస్కు యాదయ్య, మారోజు ప్రదీప్, నారిమల్ల శ్రీకాంత్, నారిమల్లె లావణ్య వెంకటేష్. గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైక్లిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు కౌకూర్ యువత ప్రతిభకు ప్రశంసలు

## - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కౌకూర్ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన సైక్లింగ్ ఛాంపియన్స్‌ను సన్మానించి అభినందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి గుర్తింపు తెచ్చుకున్న ఈ యువ క్రీడాకారులు మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక వికాసానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువత ఎక్కువగా క్రీడల వైపు దృష్టి సారించి, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌకూర్ ప్రాంతానికి చెందిన ఈ సైక్లింగ్ క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్రం, దేశానికి మరిన్ని విజయాలు సాధించి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. యువతలో క్రీడా చైతన్యం పెంపొందించే దిశగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారుల కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ స్పెషల్ సెక్రటరీ సివి ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ స్పెషల్ సెక్రటరీ సీబీ ఆనందును మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ లో కోటి 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ పనులకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి, వెంటనే పనులు ప్రారంభించేందుకు జైల్ శాఖ డీజీ కీ సూచించవలసినది గా ఆయన కోరారు. ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రాంతాల్లో వరద నీటి నిల్వ సమస్యలు తగ్గి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు అలాగే, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దిష్ట కాలపట్టికలో పనులు పూర్తి చేయడానికి సంబంధిత మున్సిపల్ శాఖ అధికారుల కు సహకరించ వలసినదగా జైల్ల శాఖ అధికారులను ఆదేశించ వలసినది గా కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.



# ప్రజా నేతకు పెళ్లిరోజు శుభాకాంక్షల వెల్లువ

## - ఎమ్మెల్యే కాలే యాదయ్య దంపతులను ఘనంగా సన్మానించిన నాయకులు

**చేవెళ్ల, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, పేదల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, శ్రీమతి జయమ్మ దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున వారి నివాసానికి చేరుకుని అభినందనలు తెలిపారు. చించల్‌పేట్ గ్రామంలోని నివాసంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని నిరంతరం శ్రమిస్తున్న కాలే యాదయ్య దంపతులు మరెన్నో పెళ్లిరోజు వేడుకలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు, ఆనందాలు ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజల మనిషిగా, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పలువురు కొనియాడారు. ప్రజాసేవలో ఆయన చూపుతున్న నిబద్ధత మరెందరికో ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. పెళ్లిరోజు సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కుటుంబ సౌఖ్యం, ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బి. రాములు, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, కవాడి రాజవర్ధన్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియాకత్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ డిపార్ట్మెంట్ స్పీడ్ పోస్ట్ ప్రచార రథాన్ని ప్రారంభించిన బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** చందానగర్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ వారి, స్పీడ్ పోస్ట్ 24/7 (డిజిటల్) ప్రచార రథాన్నిపోస్ట్ మాస్టర్ వెంకటేష్ తో కలిసి ప్రారంభించిన బీజేపీ నాయకులు ,అదేవిధంగా గత మూడు నెలల క్రితం చందానగర్ పోస్ట్ ఆఫీస్ షిఫ్ట్ చేయాలి అని,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారులకు కోరడం జరిగింది,అధికారులు స్పందించి హుడా కాలనీ రోడ్డులో పోస్ట్ ఆఫీస్ షిఫ్ట్ చేయడం జరిగింది,సమస్యను పరిష్కరించాలి అని తెలిపిన వెంటనే , స్పందించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి,బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు అని పోస్ట్ మాస్టర్ తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,టి ఏ సి మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, పోస్ట్ మాస్టర్ వెంకటేష్, బీజేపీ సీనియర్ నాయకులు గొల్లపల్లి రాంరెడ్డి , వనం శ్రీనివాస్,చందానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, చందానగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్,బీజేపీ నాయకులు కిరణ్,ఇతరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి బస్టాప్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి మెయిన్ రోడ్డు లోని బస్ స్టాప్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజుల నుండి కూకట్ పల్లి బస్టాప్ లో ఉంటున్నాడని, శుక్రవారం మధ్యాహ్నం దాదాపు 12 గంటల సమయంలో కూర్చున్న చోటే ముందుకు పడిపోవడం స్థానికులు గమనించి 108కి సమాచారం అందించారు. 108 సిబ్బంది వచ్చి పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గుర్తు తెలియని మృతదేహంగా భావించి దాదాపు అతని వయస్సు 40 నుంచి 45 వరకు ఉండొచ్చని పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## క్రిశాంక్ సహా 9 మందికి 14 రోజుల రిమాండ్

### ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అరెస్టు చేశారని ఆరోపణలు

### -- అక్రమ అరెస్టులతో భయపడమని హెచ్చరిక





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌తో పాటు మరో ఎనిమిది మందిని కూకట్‌పల్లి మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్‌కు పంపారు. శుక్రవారం మెజిస్ట్రేట్ ముందు వాదోపవాదాలు జరిగిన అనంతరం ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా మన్నే క్రిశాంక్ మాట్లాడుతూ, తన భార్యపై సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా, తమను మాత్రం అర్ధరాత్రి ఒక గంట సమయంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం అన్యాయమని ఆరోపించారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తే, ప్రభుత్వం నిజానిజాలు బయటపెట్టి నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో భయపడబోమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధోరణిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: ముద్దం నరసింహ యాదవ్

## భువనగిరిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు -- బీఆర్ఎస్ నాయకులతో కలిసి దర్శనం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 24.(ప్రజా జ్యోతి):** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాల ని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం భువనగిరిలోని ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి ఆయన దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, ఎల్లమ్మ తల్లి మహిమగల అమ్మవారని, ఆమె కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజం శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బల్వంత్ రెడ్డి, వినోద్ కుమార్, కుమ్మరి బాలరాజ్, పిట్లరాజు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, దేవేందర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు వద్దు -- పోరాడి హక్కులను సాధించుకుందాం: ప్రొ. కోదండరాం

### శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులు -- ఆర్టీసీ కార్మికులకు సంఘీభావ ర్యాలీ



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. శంకర్ గౌడ్ మృతి పట్ల ఆయన చిత్రపటానికి నివాళు లర్పించి, కంటోన్మెంట్ డిపో నుంచి పికెట్ డిపో వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ, గత ప్రభుత్వం యూనియన్లను రద్దు చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ సమస్యలపై ఐదు మంది ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. అదే విధంగా మంత్రివర్గ సబ్ కమిటీ ఏర్పాటు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మన హక్కులను పోరాడి సాధించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని కార్మికులకు పిలుపునిచ్చారు. గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని కూడా పోరాటం ద్వారానే సాధించుకున్నామని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తప్పక నెరవేర్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు నాగేష్, సుధాకర్, మధుకర్, కృష్ణగౌడ్‌తో పాటు యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ పంపిణీ



**తలకొండపల్లి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని తుమ్మలకుంట తండాకు చెందిన మూడవత్ కిషన్,మూడవత్ దేవాల అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు వివరించారు. వెంటనే ఆయన స్పందించి శుక్రవారం తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల ఫినిషింగ్ కొరకు సిమెంట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవుల నాయక్,ఉప సర్పంచ్ జర్పుల రవి,యూత్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ దేశ్,వార్డ్ నెంబర్లు వెంకటేశ్,బన్సిలాల్,గోపి,చందు,మన్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుమధ్య చెత్త గుట్టలు... పశువుల ఆహారంగా మారిన వ్యర్థాలు

### - హాస్మత్ పేట్, కంటోన్మెంట్ పరిధిలో దుబాయ్ గేట్ వద్ద దారుణ పరిస్థితి -- ప్రజల్లో ఆందోళన




**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని దుబాయ్ గేట్ వద్ద చెత్త నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగుచూసింది. రోడ్డు పక్కనే పేరుకుపోయిన చెత్త గుట్టలు ప్రస్తుతం పశువుల ఆహారంగా మారి స్థానికులను కలవరపెడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, ఆహార అవశేషాలు, థర్మాకోల్ పదార్థాలు ఒకే చోట పేరుకుపోవడంతో పరిసరాలు అస్వచ్ఛంగా మారాయి. స్థానికుల సమాచారం ప్రకారం, చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో వీధి పశువులు వాటిని తినడం సాధారణంగా మారిందని తెలిపారు. ఇది పశువుల ఆరోగ్యానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికీ ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ పదార్థాలు తినడం వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా, రోడ్డు మధ్యలో చెత్త పేరుకుపోవడంతో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, చెత్తను తొలగించి, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాంపూర్‌లో విజయవంతమైన గ్రామసభ



**తలకొండపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్,సంగాయపల్లి గ్రామ అభివృద్ధి గురించి వీధిలైట్లు,అండర్ డ్రైనేజీ,మొక్కలు,పరిసరాల శుభ్రత,సిసి రోడ్లు ఇంకా అనేక గ్రామ అభివృద్ధి విషయాలపై సర్పంచ్ మాట్లాడారు. గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న తెలియజేయగలరని గ్రామసభలో ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంల ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్,గ్రామ సెక్రెటరీ రమేష్ నాయక్,వార్డు సభ్యులు కటికల మధు యాదవ్,కాకి రామచంద్రయ్య,తిక్కల జంగయ్య,పెరుమళ్ళ నరేష్,పబ్బ రమేష్,మాజీ ఎంపిటిసి కే. యాదయ్య,మాజీ సర్పంచ్ డి. మణెమ్మ యాదయ్య,మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ జానయ్య,గ్రామ పెద్దలు చిన్న హరి మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు,నాయకులు తిక్కల కృష్ణ,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు,గ్రామ నాయకులు ఎండి రుక్మద్దీన్,మీసాల జంగయ్య,యువ నాయకులు చిల్కం శేఖర్,రొయ్యల రమేష్,డిజే. ప్రవీణ్,మహేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఎయిడ్ బాక్స్,పడాలు పంపిణీ

**తలకొండపల్లి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యమని గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తెలిపారు. ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఎయిడ్ బాక్స్,పడాలను గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి కూలీలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి కూలి సురక్షితంగా పనిచేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. కూలీలు ఎండలో పని చేసే సమయంలో తరచూ నీరు తాగడం,తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం,మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం,అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం,అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామ నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.



# చేవెళ్లలో ఓటరు జాబితా ప్రక్షాళనకు శ్రీకారం

## - ఇంటింటి సర్వేలో బిఎల్ ఓలు..
## - ప్రత్యేక హెల్ప్‌డెస్క్ఏర్పాటు



**చేవెళ్ల, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ముందస్తు పనులు వేగవంతమయ్యాయి. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు ప్రీ--ఎస్ఐఆర్ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఈ నెల 21 నుంచి బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే ప్రారంభించారు. ప్రతి కుటుంబంలోని సభ్యుల వివరాలు, కొత్తగా ఏర్పడిన కుటుంబాలు, చిరునామా మార్పులు, మరణాలు తదితర అంశాలను నమోదు చేస్తున్నారు. 'ప్రోజనీ యాడింగ్' ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాను మరింత సమగ్రంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడానికి ఏఈఆర్ఓ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా అక్కడే నివృత్తి చేసుకునే అవకాశం కల్పించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలు, ప్రచార వాహనాలు, గ్రామ సభలు, సమావేశాలు నిర్వహించనున్నారు. తమ ఓటరు వివరాలను ప్రజలు స్వయంగా పరిశీలించి తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రీ--ఎస్ఐఆర్ కార్యకలాపాల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు.

# సాంస్కృతిక జాతీయ సదస్సును విజయవంతం చేయండి

## - అనంత సాహితి సంస్కృతిక అధ్యక్షులు
## ఆశీర్వాదం ప్రధాన కార్యదర్శి, కమలేష్




**చేవెళ్ల ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి):** సాహిత్య సాంస్కృతిక జాతీయ సదస్సును విజయవంతం చేయాలని అనంత సాహితీ సంస్కృతిక అధ్యక్షులు ఆశీర్వాదం ప్రధాన కార్యదర్శి కమలేష్ ఆకాంక్షించారు. తన అద్భుతమైన భక్తి సంకీర్తనలతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రభావితం చేసి గొప్ప సంకీర్తన కారుడిగా పేరు ప్రఖ్యాతలు గడించిన శ్రీశ్రీశ్రీ రాకమచర్ల వెంకట దాసు జీవితం సాహిత్యం పై తెలంగాణ సాహిత్య అకాడమీ, సౌజన్యంతో అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక జాతీయ సదస్సును, హైదరాబాదు నగరంలోని "రవీంద్ర భారతి సాంస్కృతిక కళా వేదిక" గా, ఆదివారం ఉదయం 8:30 గంటలకు నిర్వహిస్తున్నామని అనంత సాహిత్య సంస్కృతిక అధ్యక్షులు ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి కమలేష్ఓ ప్రకటనలో తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ శాసన సభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరిస్తారు.. ఉదయం 8:30 నిమిషాలకు రాకంచర్ల వెంకట రామ దాసు సంకీర్తనలతో ప్రారంభమవుతుందని, అనంతరం, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి,తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్ బాలా చారి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొంటారని సూచించారు. ఈ సదస్సులో లబ్ద ప్రతిష్టులైన సాహితీవేత్తలు పాల్గొని రాకమచర్ల వెంకట దాసు జీవితం సాహిత్యం పై లోతుగా అధ్యయనం చేసిన పత్రాలను సమర్పిస్తారు. ఈ సంచిక ఆవిష్కృతమై కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ప్రస్తుత రాకమచర్ల పీఠాధిపతి శ్రీ వెంకట దాచార్యులు పాల్గొంటున్నారు. వికారాబాద్ తాండూర్ పరిగి శంకరపల్లి చేవెళ్ల పరిసర ప్రాంతాల నుంచి కూడా కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల నుంచి కౌలు కళాకారులు భజనపరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగజం చేయవలసిందిగా అనంత సాహితీ సాంస్కృతిక అధ్యక్షులు ఆశీర్వాదం ప్రధాన కార్యదర్శి కమలేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు..

# అల్వాల్ సర్కిల్‌లో జనాభా గణన శిక్షణ

## సూపర్వైజర్లు, ఎన్యూమినేటర్లకు మార్గదర్శకాలు
## -- మాస్టర్ ట్రైనర్స్ ద్వారా అవగాహన



**అల్వాల్ , ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలో జనాభా గణన 2026--27 నిర్వహణకు సంబంధించి సూపర్వైజర్లు, ఎన్యూమినేటర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ కార్యాలయం, వెంకటాపురం కమ్యూనిటీ హాల్, లయోలా కాలేజీ వేదికలుగా మాస్టర్ ట్రైనర్స్ ఈ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డీఈఈ సత్యనారాయణ మాట్లాడుతూ, జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా, ఖచ్చితంగా నిర్వహించడం ఎంతో కీలకమని తెలిపారు. గణనలో అనుసరించాల్సిన విధానాలు, డేటా సేకరణలో జాగ్రత్తలు, సాంకేతిక వినియోగంపై సవివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొని, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. జనాభా గణన విజయవంతం కావాలంటే ప్రతి ఎన్యూమినేటర్ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## చిన్నారిపై లైంగిక దాడికి ప్రయత్నించిన కేసులో నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**బాలానగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** చిన్నారిపై లైంగిక దాడికి ప్రయత్నించిన కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు ఈ మేరకు శుక్రవారం తీర్పును వెలువరించారు. 2017లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. నిందితుడైన కొర్ర శివశంకర్ అలియాస్ రాజు (41), కూలీ పని చేస్తూ యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ సమీపంలోని ఎల్.ఎన్ నగర్‌లో నివసించేవాడు. ఇతని స్వగ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం సమీపంలోని తుమ్మలాల్ గ్రామం. నిందితుడు ఒక చిన్నారిపై లైంగిక దాడికి యత్నించడంతో పాటు, ఆమెను అక్రమంగా నిర్బంధించినట్లు (పోక్సో చట్టం, ఐపీసీ సెక్షన్ల కింద) పోలీసులు కేసు నమోదు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి కింది విధంగా శిక్షలు ఖరారు చేశారు. ఐపీసీ సెక్షన్ 376 ఆర్/డబ్ల్యూ 511 కింద 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 10,000 జరిమానా; ఐపీసీ సెక్షన్ 342 కింద రూ. 1,000 జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి కుమారి, దర్యాప్తు అధికారి (xూ) పి. భిక్షపతిరావు, ప్రస్తుత బాలానగర్ ఇన్స్పెక్టర్ టి. నరసింహరాజు లను ఉన్నతాధికారులు అభినందించారు. అలాగే విచారణలో కీలక పాత్ర పోషించిన సీడీఓలు పి. రాజ్‌కుమార్, కె. మధు, కోర్టు కానిస్టేబుళ్లు మధు బాబు, లైజన్ ఆఫీసర్ వి. చెన్నకేశవరెడ్డిల కృషిని న్యాయమూర్తి, పోలీస్ శాఖ కొనియాడారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఈ తీర్పు ద్వారా మరోసారి స్పష్టమైంది.

# జనావాస ప్రాంతంలో మద్యం దుకాణం వద్దు: స్థానికుల ఆగ్రహం

## - సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై పర్మిట్ రూమ్‌కు వ్యతిరేకం
## -- తక్షణం తరలించాలంటూ డిమాండ్






**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ వద్ద జనావాస ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని స్థానికులు శుక్రవారం డిమాండ్ చేశారు. మద్యం దుకాణానికి అనుబంధంగా పక్కనే ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై అంతస్తులో పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవనంపై మద్యం దుకాణానికి సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించడం తగదని స్థానికులు పేర్కొన్నారు. దీనివల్ల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా మహిళలు, అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో మద్యం దుకాణం ఉండడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత దుకాణాన్ని వెంటనే మరొక అనుకూలమైన ప్రదేశానికి తరలించాలని కోరారు. అదేవిధంగా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై అక్రమంగా నిర్మించిన షెడ్డును కూడా వెంటనే తొలగించాలని కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ ద్వివేదిని కోరారు. ఇప్పటికే సంబంధిత అధికారులు షెడ్డును తొలగించాలంటూ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

## నేడు తలకొండపల్లిలో ఎంపీ,ఎమ్మెల్యే పర్యటన



**తలకొండపల్లి, ఏప్రిల్24 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి నేడు పర్యటించానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా మండలంలోని చంద్రధన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంబించడం జరుగుతుంది.



# డ్రైనేజీ వ్యవస్థపై నిర్లక్ష్యం చేయొద్దు

**-పాత తాండూరులో డ్రైనేజి వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**తాండూరు ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థపై నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం తాండూర్ లో పర్యటించిన కలెక్టర్ పట్టణంలో మురుగు నీటి నిల్వల పారుదలలో లోపాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచిం చారు.డ్రైనేజి కాలువల శుభ్రతలో ఎలాంటి అడ్డంకులు తొలగేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు.మున్సిపల్ అధికారులు సంబందిత ఇంజినీరింగ్ సిబ్బందితో సమావేశమై, డ్రైనేజి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేం దుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశిం చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ ను ఆయన పరిశీలించారు. అనంతరం పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న 581 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పరిశీలించారు. సిసి రోడ్లు, త్రాగు నీరు, విద్యుత్, అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ తో పాటు ఆర్ డి ఓ అనిత, తహసీల్దార్,డి ఇ లు సంబంధిత అధికారులు ఉన్నారు.

# శంకర్ గౌడ్ మృతి- కార్మిక సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్**




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి):** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో నర్సంపేట ఖానాపూర్‌కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందడం విషాదకరం. ఈ ఘటనపై డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ధైర్యం కలగాలని ప్రార్థి ంచారు. ఈ సంఘటన ఆత్మహత్య కాదని, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా జరిగినదని ఆయన విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం చేయడం వల్ల కార్మికులతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులు ఎవరూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాద ని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటుందని, న్యాయపరంగా పోరాడి హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.

# లక్ష ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్ పల్లి, ఏప్రిల్ 24.(ప్రజా జ్యోతి):** పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నారని కంటన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. మోండా డివిజన్ లోని రెజిమెంటల్ బజార్‌కు చెందిన మందపల్లి వెంకన్న కుమారుడు సంజీవరావు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఆయన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1 లక్ష విలువైన ఎల్ ఓ సి మంజూరు చేయించ గా, శుక్రవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సంజీవరావుకు అందజ ేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రాధ ాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని తెలిపారు. సం జీవరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ ుకుడు సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యాలాల రాష్ట్రస్థాయిలో టాలెంట్ సెర్చ్ టెస్ట్‌కు ప్రశంసలు

**- విద్యా రంగంలో వినూత్న ప్రయత్నం**

**- తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు ఆర్.వెంకట్ రెడ్డి**



**యాలాల (ఏప్రిల్ 24) ప్రజా జ్యోతి** మండలంలో నిర్వహించిన టాలెంట్ సెర్చ్ టెస్ట్ విద్యారంగంలో ఒక వినూత్న కార్యక్రమంగా నిలిచిందని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు ఆర్. వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన,యాలాల ఎంఈఓ ఎస్.మహిపాల్ రెడ్డి నాయకత్వంలో ఉపాధ్యాయులు,రిసోర్స్ పర్సన్లు చేపట్టిన కృషిని అభినందించారు.జాతీయ,రాష్ట్ర స్థాయి సర్వేల ప్రకారం విద్యార్థుల్లో సామర్థ్యాల లోపం ఉన్నదనే ఆందోళనల నేపథ్యంలో,యాలాలలో చేపట్టిన టాలెంట్ సెర్చ్ పరీక్ష ఆ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తుందని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తక్కువ సమయంలో ఉపాధ్యాయులను సమన్వయం చేసి, కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం సవాలుతో కూడుకున్నదని,అయితే ఉపాధ్యాయులు దానిని తమ బాధ్యతగా స్వీకరించి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.పరీక్షలో భాగంగా ప్రతి సబ్జెక్టుకు 250 ప్రశ్నలను సిద్ధం చేసి,విద్యార్థుల ఆలోచనశక్తి,పరిసరాలపై అవగాహన పెంపొందించే విధంగా రూపకల్పన చేయడం విశేషమని తెలిపారు.కేవలం పుస్తక జ్ఞానంతో పరిమితం కాకుండా,చదవడం–రాయడం పట్ల ఆసక్తి,మనోవిజ్ఞాన దృక్పథాన్ని పెంపొందించేలా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తే లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భావితరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.జనార్ధన్, ఎంవీఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగార్జున,పి. భాస్కరరావు,సోషల్ వర్కర్ కేవీఎం వెంకట్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, వెంకటయ్య,సీఆర్పీ అమర్ పాల్గొన్నారు.

# లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామసభ

**గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్**



**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మన దేశంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం 24న నిర్వహిస్తారు స్థానిక పాలన వ్యవహారాల ను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయనీ, గ్రామీణ అభివృద్ధిని ప్రోత్సహించడంలో సామాజిక సాధికారతరు వీటి పాత్రను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య గ్రామసభ భారత రాజ్యాంగంలోని 40 వ నిబంధన పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేయాలని పేర్కొంటుంది మన దేశంలో మూడు అంచల పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లో ఉంది, దిగువ స్థాయి గ్రామపంచాయతీ మధ్య స్థాయి గ్రామపంచాయతీ ఉన్నత స్థాయి జిల్లా పరిషత్, ఈ ప్రకారంగా మనకు పంచాయతీరాజ్ నిబంధనల ప్రకారం గ్రామ అభివృద్ధి చేసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్, ఉపసర్పంచ్ లావుడ్య బుజ్జి, పంచాయతీ కార్యదర్శి శారద, వార్డు సభ్యులు శివమ్మ ,చంప్లి బాయి, శాంతి బాయి, ఆశా వర్కర్ అంజమ్మ, తండావాసులు దశరథ్ నాయక్, ఉమేష్ నాయక్, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వరం పై సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**--కొత్వాల్ గూడ, శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనమొల శ్రీనివాస్, కొలన్ ప్రదీప్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** రాజకీయ కక్షతోనే కాళేశ్వరం పై సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కొత్వాల్ గూడ, శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనమొల శ్రీనివాస్, కొలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు.కాలేశ్వరం పై హైకోర్టు తీర్పును అనుసరిస్తూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కొత్వాల్ గూడ డివిజన్, శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కొనమొల శ్రీనివాస్, కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణకే తలమానికంగా చేపట్టి కాలేశ్వరం ప్రాజెక్టు కడితే దానిపై గత అసెంబ్లీ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు మొత్తానికే లక్ష కోట్ల ఖర్చు అయితే లక్ష కోట్లు అవినీతి జరిగిందని తప్పులు ప్రచారం చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం కేసీఆర్ కేసీఆర్ కుటుంబం పై కక్ష కట్టి వారిని వేధించడమే లక్ష్యంగా కేసులపేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడు అన్నారు. పిసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదు అది కాంగ్రెస్ రాసిన పిసిసి స్కిట్ అని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు విచారణ కోసం ఏర్పాటుచేసిన జస్టిస్ పిసి గోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అన్నారు. విచారణ పేరుతో రెండున్నర ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేసిందని ఇప్పుడు హైకోర్టు తీర్పుతో వారి బండారం బట్టబయలు అయిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పేర్చాలన్నారు. తెలంగాణ సమాజం రైతులపై కక్ష పెంచుకొని ప్రాజెక్టుపై నిర్లక్ష్యం చేశారని అన్నారు. రెండు పిల్లర్లు మరమ్మతులు చేసే సరిపోయే కాలేశ్వరం ప్రాజెక్టులు రాజకీయ ప్రతీకారంతో మూలను పడేశారని మండిపడ్డారు మూడేళ్లుగా తెలంగాణ రైతాంగాన్ని నిలువునా ముంచుతో గోదావరి జలాలను పక్క రాష్టానికి దోచిపెట్టే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధోరణి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ కుట్రలో పక్కనపెట్టి రాష్ట్ర రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెక్కల ఎల్లయ్య,బుచ్చి రెడ్డి, రాజేందర్,మల్లేష్ ముదిరాజ్ మంచర్ల శ్రీనివాస్, పరమేశ్వరి,పరంధాములు, వెంకట్ రెడ్డి,రాజశేఖర గౌడ్, జివిపి సాగర్, కార్తీక్,రాచమల్ల రమేష్, గుంటి చరణ్, అర్జున్, మహేష్, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.